బీఆర్.అంబేడ్కర్‌కు ఘన నివాళి

రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ భీమ్‌రావ్ రాంజీ (బీఆర్) అంబేడ్కర్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని పలువురు కొనియాడారు. జయంతి సందర్భంగా నగరవ్యాప్తంగా ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఆదివారం నివాళులర్పించారు. అనంతరం అంబేడ్కర్ సేవలను గుర్తు చేసుకున్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు.

- సాక్షి నెట్‌వర్క్


జిల్లా కోర్టులోని బార్ అసోసియేషన్ హాల్‌లో నివాళులర్పిస్తున్న అసోసియేషన్ నాయకులు, బార్ కౌన్సిల్ సభ్యులు, న్యాయవాదులు


డీసీసీ భవన్‌లో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, నాయకులు


బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు


హనుమకొండ కలెక్టరేట్‌లో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న టీఎన్జీవోస్ నాయకులు


నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే నాగరాజు, ప్రజా సంఘాల నాయకులు


కేయూలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న టీపీటీఎఫ్ ప్రతినిధులు


హనుమకొండలో నివాళులర్పిస్తున్న పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు పింగిళి శ్రీపాల్‌రెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల బాధ్యులు


కాశిబుగ్గలో నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు


అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కాజీపేట రైల్వే అధికారి స్వరాజ్‌కుమార్, ఎస్సీ, ఎస్టీ నాయకులు


నివాళులర్పిస్తున్న పీటీసీ ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్, అడిషనల్ ఎస్పీ రాగ్యానాయక్, తదితరులు


14వ డివిజన్‌లో సీపీఎం ఆధ్వర్యంలో..


వరంగల్ ఎల్బీనగర్ కాలనీలో..


మడికొండలో ఇన్‌స్పెక్టర్ ప్రతాప్, ఎస్సై రాజబాబు, తదితరులు


రెడ్డికాలనీ రోడ్డు నంబర్ -2లో నివాళులర్పిస్తున్న స్థానికులు


కడిపికొండలో..


హసన్‌పర్తి: భీమారంలో..


ప్రెస్ క్లబ్‌లో నివాళులర్పిస్తున్న ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు, జర్నలిస్టులు

క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హన్మకొండ: హనుమకొండలోని పలు ప్రాంతాల్లో ఈనెల 15న విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగనుందని ఎన్పీడీసీఎల్ హనుమకొండ టౌన్ డీఈ సాంబరెడ్డి తెలిపారు. బాలసముద్రంలోని సాయినగర్, హనుమాన్ టెంపుల్, లావణ్య హాస్పిటల్, స్విమ్మింగ్ పూల్, పబ్లిక్ గార్డెన్, జిల్లా గ్రంథాలయం ప్రాంతాల్లో ఉదయం 8గంటల నుంచి 11గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

హసన్‌పర్తి: చింతగట్టు సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో సోమవారం మధ్యాహ్నం 3.30గంటల నుంచి సాయంత్రం 6.30గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ ప్రదీప్‌కుమార్ తెలిపారు. ఎస్సారెస్పీ క్యాంపు, రామారం, గణేష్‌నగర్, రాధిక ఆస్పత్రి, సదానంద కాలనీ, గడ్డం రామకృష్ణ కాలనీ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఆయన పేర్కొన్నారు.

మెట్టుగుట్టపై ప్రత్యేక పూజలు

మడికొండ: శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా మడికొండలోని మెట్టు రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఉన్న సీతారామచంద్ర స్వామి ఆలయంలో ఆదివారం ఉదయం స్వామివారికి పంచామృతాభిషేకం, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ నిర్వహించారు. సాయంత్రం శ్రీరామ మూలమంత్ర హోమం, ధ్వజరోహణ, అగ్నిప్రతిష్ఠాపన, బలిహరణ, నీరాజన మంత్ర పుష్పం జరిపించారు. పూజా కార్యక్రమాల్లో ఆలయ కార్యనిర్వాహణాధికారి కే.శేషుభారతి, చైర్మన్ పైడిపాల రఘుచందర్, అర్చకులు పరాశరం విష్ణువర్ధనచార్యులు, రాగిచేడు అభిలాష్‌శర్మ, పారుపల్లి సత్యనారాయణ శర్మ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి



ఖిలా వరంగల్: మత్స్య కార్మికులకు సహాయ సహకారాలు అందజేస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తీగల జీవన్ గౌడ్ అన్నారు. పడమరకోటలోని ముదిరాజ్ భవనంలో ప్రాథమిక మత్స్యకార మార్కెటింగ్ సొసైటీ అధ్యక్షుడు బోళ్ల భిక్షపతి, రావుల రాజేష్, బోళ్ల కుమారస్వామి, ముదిరాజ్ ట్రస్టు ప్రతినిధిలు బోళ్ల సారంగపాణి, గీకురు సారంగపాణి ఆధ్వర్యంలో మత్స్యకార్మికుల సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా తీగల జీవన్‌గౌడ్‌ను ముదిరాజ్ ప్రతినిధులు సన్మానించారు. సమావేశంలో చంద్రశేఖర్, యాదగిరి, క్రాంతి, సునంద్‌కుమార్, పొన్నం ఆంజనేయులు, బోళ్ల నాగరాజు, కొత్తపెల్లి శ్రీనివాస్, నరసింహస్వామి, పెసరు రాజు, శివ శంకర్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

హన్మకొండ చౌరస్తా: డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఏనుగులగడ్డలోని యువజన సంఘం ఆధ్వర్యంలో నీలమ్మ శ్రీహరి జ్ఞాపకార్థం ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిబిరాన్ని ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. పేదల అభ్యున్నతి, సంక్షేమం కోసం అంబేడ్కర్ చేసిన సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ సంక్షేమ సంఘం, దోబీఘాట్ శివమడేలయ్య ఆలయం, మచిలీబజార్ ఆధ్వర్యంలో రూపొందించిన -2024 క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. కాపువాడలో నిర్వహించిన కార్యక్రమంలో కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, వేముల శ్రీనివాస్, చీకటి శారద, నాయకులు వీరస్వామి, ప్రభాకర్, కుమార్‌యాదవ్, సంక్షేమ సంఘం కమిటీ బాధ్యులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



హన్మకొండ కల్చరల్: కాశిబుగ్గలో వరంగల్ కాశిబుగ్గ లక్ష్మీ గణపతి సహకార పరపతి సంఘం చలివేంద్రాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, దాసి శివకృష్ణ, ఆమంచ భువన్‌ప్రకాష్, దుస్స కృష్ణ, మామిడాల సతీష్, జూలూరి నాగరాజు, శ్రీకాంత్, శ్రీనివాస్, రవి, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఆశ్రమంలో జన్మదిన వేడుకలు

హన్మకొండ: అనురాగ్ హెల్పింగ్ సొసైటీ అధ్యక్షురాలు, నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ రాష్ట్ర వైస్ చైర్‌పర్సన్ డాక్టర్ అనితారెడ్డి తన పుట్టిన రోజు వేడుకలను హనుమకొండ సర్క్యూట్ హౌస్ రోడ్డులోని స్పందన మానసిక దివ్యాంగుల ఆశ్రమంలో ఆదివారం జరుపుకున్నారు. మానసిక వికలాంగ పిల్లలతో కలిసి ఆమె కేక్‌కట్ చేశారు. హనుమకొండలోని ఆనంద నిలయంలోని పిల్లలకు పండ్లు, స్నాక్స్ అందించి, లార్డు వృద్ధాశ్రయంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో కరుకాల రాంరెడ్డి, కరుకాల ఆర్విక, సుచరిత, అజయ్ పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

వరంగల్ క్రైం: అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను హనుమకొండ బస్టాండ్ వద్ద సీజ్ చేసినట్లు హనుమకొండ ఇన్‌స్పెక్టర్ సతీష్ తెలిపారు. ప్రకాశ్‌రెడ్డిపేటకు చెందిన వెంకన్నకు చెందిన ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వివరించారు.

ఇబ్బందులకు గురిచేస్తే చర్యలు

కాజీపేట: నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడుపుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న వాహనదారులను గుర్తించి క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపించనున్నట్లు ఏసీపీ తిరుమల్ హెచ్చరించారు. కాజీపేట పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మైనర్లకు వాహనాలు ఇస్తే ఆ వాహన యజమానులపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. వాహనాలకు భారీ సైలెన్సర్లు అమర్చి వింత శబ్దాలతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న వ్యక్తులను గుర్తించడం కోసం కాజీపేట పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని ఆయా పోలీస్ స్టేషన్లలో వాహనాల తనిఖీలు చేపట్టాలని నిర్దేశించినట్లు వివరించారు. సమావేశంలో సీఐ సుధాకర్ రెడ్డి, ఎస్సైలు శివకృష్ణ, లవన్‌కుమార్, నవీన్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

గుండె చికిత్సకు ఆర్థిక చేయూత



వరంగల్ చౌరస్తా: వరంగల్ ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి (ఏసీపీఎస్) ఆపద్బంధు పథకంలో భాగంగా నల్ల పద్మ గుండె చికిత్స కోసం రూ.45వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. వరంగల్ పిన్నావారి వీధిలోని ఆర్యవైశ్య సత్రంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో పలువురు ప్రతినిధులు పాల్గొని పంపిణీ చేశారు. కార్యక్రమంలో గందె ప్రేమ్‌గాంధీ, చంద జగదీశ్వర్, గాదే వాసుదేవ్, చిదిరాల నాగరాజు, అరవింద్ బాబు, విడియాల నూతన్ కుమార్, గుండా రమేష్, వాసుదేవ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

వ్యాఖ్యాతల పనితీరు భేష్

హన్మకొండ చౌరస్తా: రేడియో స్టేషన్‌లో వ్యాఖ్యాతల పనితీరు భేష్ అని ఆల్ ఇండియా రేడియో రిటైర్డ్ డీడీ జైపాల్‌రెడ్డి ప్రశంసించారు. హనుమకొండ పబ్లిక్‌గార్డెన్‌లో రేడియో వ్యాఖ్యాతల సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కంటే ఇప్పుడు రేడియో కార్యక్రమాలు తగ్గాయని అన్నారు. రేడియో కేంద్రం ఎంతో మంది కళాకారులకు అవకాశం కల్పించిందని గుర్తుచేశారు. చక్కటి స్వరంతో వ్యాఖ్యాతలు పలు కార్యక్రమాలను విజయవంతం చేస్తున్నారని అన్నారు. అనంతరం ఇటీవల రిటైర్డ్ అయిన వ్యాఖ్యాతలు సంధ్య, జనార్దన్‌ను సన్మానించారు. కార్యక్రమంలో రేడియో జర్నలిస్టుల సంఘం బాధ్యులు సదానంద, ఎల్లయ్య, కృష్ణ, స్వప్న, స్వాతి, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ జయంతికి దూరం

హసన్‌పర్తి: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ జయంతి వేడుకలకు కొంత మంది పంచాయతీ కార్యదర్శులు, స్పెషల్ ఆఫీసర్లు దూరంగా ఉన్నారు. ఆదివారం సెలవు కావడంతో కొన్ని పంచాయతీ కార్యాలయాలు తాళాలతో దర్శనమిచ్చాయి. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో వేడుకలు నిర్వహించాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ కొంతమంది స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు పెడచెవిన పెట్టినట్లు తెలుస్తోంది. వేడుకలకు దూరంగా ఉన్న వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

'బుద్ధభవన్' పోరాటం స్ఫూర్తిదాయకం


మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

హన్మకొండ చౌరస్తా: బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, హక్కుల సాధనకు బుద్ధభవన్ వేదికగా సాగిన పోరాట చరిత్రను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి సూచించారు. హనుమకొండలోని బుద్ధభవన్‌లో ఆదివారం సాయంత్రం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. బుద్ధభవన్ అభివృద్ధి కమిటీ, పునఃనిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో పిల్లలకు పలు క్రీడాంశాలలో పోటీలు నిర్వహించారు. ముగింపు వేడుకల్లో విజేతలకు ట్రోఫీ, బహుమతులను ఎమ్మెల్యే ప్రదానం చేసి మాట్లాడారు. బుద్ధభవన్ వేదికగా భగవాన్‌దాస్, ఓంకార్ లాంటి ఎంతోమంది పేదల అభ్యున్నతికి పోరాటం చేశారని గుర్తుచేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పోతుల శ్రీమన్నారాయణ, మాజీ కార్పొరేటర్లు తాడిశెట్టి విద్యాసాగర్, వీరగంటి రవీందర్, మంచాల స్వామిచరణ్, బుద్ధభవన్ కమిటీ బాధ్యులు డాక్టర్ అంబేడ్కర్, బీఆర్ లెనిన్, జీ.శ్యామ్, బాబు పాల్గొన్నారు.

ప్రజలకు నాణ్యమైన నీరు అందించాలి



సదస్సులో మాట్లాడుతున్న దామోదర్

హన్మకొండ: ప్రజలకు నాణ్యమైన నీటిని సరఫరా చేయాలని దక్షిణాది రాష్ట్రాల వినియోగదారుల సమన్వయ సమితి అధ్యక్షుడు డాక్టర్ పల్లెపాడు దామోదర్ సూచించారు. హనుమకొండ రాంనగర్‌లో జిల్లా వినియోగదారుల సలహా సంఘం ఆధ్వర్యంలో వినియోగదారుల చైతన్య సదస్సు ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా పల్లెపాడు ఆయన మాట్లాడుతూ తాగునీటిని ప్రజలకు ఉచితంగా ఇవ్వకుండా ఛార్జీలు వసూలు చేసి సరఫరా చేయడం శోచనీయమని అన్నారు. శుభ్రమైన తాగునీటిని సరఫరా చేయాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని గుర్తుచేశారు. వినియోగదారుల మండలి జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి మాట్లాడుతూ తెలంగాణ పురపాలక చట్టం -2019లో శుభ్రమైన తాగునీటి సరఫరా అంశానికి ప్రాధాన్యత ఇవ్వలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వినియోగదారుల సలహా సంఘం సభ్యులు వి.ఇందిర, కవిరాజ్, జూపర్, సతీష్, జ్యోత్స్న, రవీందర్, అక్తర్, శ్రీలత, వినియోగదారులు, తదితరులు పాల్గొన్నారు.

ఐఎన్‌టీయూసీలోకి టీఆర్ఎస్‌కేవీ


సమావేశంలో మాట్లాడుతున్న సురేందర్‌రెడ్డి

వరంగల్: టీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘంగా కార్మిక విభాగంలో ఇప్పటివరకు కొనసాగిన రాష్ట్ర దడవాయి సంఘం ఐఎన్‌టీయూసీలో చేరుతున్నట్లు దడవాయి సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.సురేందర్‌రెడ్డి, ఎస్.రవికుమార్‌రెడ్డి ప్రకటించారు. వరంగల్ ఏనుమాముల మార్కెట్ ఆవరణంలోని వరంగల్ దడువాయి సంఘం కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు చెందిన దడవాయి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యల పరిష్కారం, ఉద్యోగులుగా గుర్తింపు రావాలంటే ఐఎన్‌టీయూసీతోనే సాధ్యపడుతుందని అన్నారు. ఈక్రమంలో టీఆర్ఎస్ కేవీ నుంచి ఐఎన్‌టీయూసీలో చేరాలని సమావేశంలో నిర్ణయించినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ జలీల్, నాయకులు పుల్ల రమేష్, సీతారాములు, రవియాదవ్, రాంచందర్, పాషా, వరంగల్ దడ్వాయి సంఘం అధ్యక్ష, కార్యదర్శులు దేవేందర్, సామల రవి, అప్పని కృష్ణ, రవీందర్, సంజీవ పాల్గొన్నారు.

అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ



హన్మకొండ: అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో కరీమాబాద్ నుంచి హనుమకొండలోని అంబేడ్కర్ విగ్రహం వరకు ఆదివారం జ్ఞానర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బొమ్మల అంబేడ్కర్, సంఘం కరీమాబాద్ అధ్యక్షుడు జక్కుల రాజు, అంబేడ్కర్ భవన్ కమిటీ అధ్యక్షుడు నీలం మల్లేశం, కుమార్, తరాల రాజమణి, గుడిపడి భిక్షపతి, స్వామి, సారయ్య, ఐలయ్య, రాజు, తరాల రవితేజ, బొమ్మల రాంప్రసాద్, సురేష్ పాల్గొన్నారు.

మల్లికాంబ మనోవికాస కేంద్రంలో దుస్తుల పంపిణీ



హన్మకొండ / హన్మకొండ అర్బన్: హనుమకొండలోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలో ఎలక్ట్రిసిటీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మానసిక దివ్యాంగులకు దుస్తులు, పండ్లు పంపిణీ చేసి అన్నదానం చేశారు. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని మల్లికాంబ మనోవికాస కేంద్రంలో చేపట్టిన దుస్తులు, పండ్లు పంపిణీ, అన్నదాన కార్యక్రమాన్ని టీఎస్ ఎన్పీడీసీఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్పీడీసీఎల్ ఫైనాన్స్ డైరెక్టర్ వి.తిరుపతి రెడ్డి రూ.25 వేల సహాయాన్ని మల్లికాంబ మనోవికాస కేంద్రానికి అందించారు. కార్యక్రమంలో ఎలక్ట్రిసిటీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్పీడీసీఎల్ కంపెనీ అధ్యక్షుడు ఎ.ఆనందం, కార్యదర్శి ఎన్.కుమారస్వామి, డైరెక్టర్లు వి.మోహన్ రావు, బి.అశోక్ కుమార్, అసోసియేషన్ నాయకులు ఆగయ్య, నర్సింహారావు, గంగారం, మొగిళి, రాంచంద్రం, మేడి శ్రీనివాస్, సురేష్, తిలక్, అశోక్, శిరీష్, రాజ్‌కుమార్, రవీష్ పాల్గొన్నారు.

మతోన్మాదాన్ని అడ్డుకుందాం..


మార్నింగ్ వాక్‌లో దినేష్‌కుమార్, తదితరులు

కేయూ క్యాంపస్: దేశంలో ప్రమాదకరంగా మారుతున్న మతోన్మాద ఫాసిజాన్ని అడ్డుకుందామని కాకతీయ యూనివర్సిటీ మాజీ డైరెక్టర్ ప్రొఫెసర్ దినేష్‌కుమార్ అన్నారు. ప్రగతిశీల ప్రజాస్వామిక విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీలో జార్జిరెడ్డి 52వ వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేయూ మొదటి గేట్ నుంచి రెండవ గేట్ వరకు మార్నింగ్ వాక్ నిర్వహించారు. అనంతరం కేయూ దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ రాంచంద్రం మాట్లాడుతూ కులం, మతం, పీడన, అణిచివేత లేని సమానత్వ సమాజాన్ని స్థాపించుకోవాలని సూచించారు. సమసమాజ స్థాపన, శాస్త్రీయ విద్యావిధానం కోసం జార్జిరెడ్డి పోరాడారని గుర్తుచేశారు. కేంద్రం తీసుకొచ్చిన జాతీయ విద్యావిధానం లోపభూయిష్టంగా ఉందని విమర్శించారు. కార్యక్రమంలో వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తీగల జీవన్‌కుమార్, టీపీటీఎఫ్ రాష్ట్రకార్యదర్శి కడారి భోగేశ్వర్, నాయకులు అజయ్, బండి కోటేశ్వర్ రావు, సున్నా అప్పారావు, డాక్టర్ సాదు రాజేష్, డాక్టర్ వెంకటరమణ, నర్సింహారావు, మొగిలి వెంకటరెడ్డి, బాషబోయిన వేణురాజ్, రంజిత్, అభిరామ్, రమేష్, శివ, రవి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

అనాథలకు దుస్తుల అందజేత



విద్యారణ్యపురి: విద్యా ఫౌండేషన్ సభ్యురాలు, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు వెలుదండి లీల తన 60వ జన్మదినం సందర్భంగా హనుమకొండలోని ఒయాసిస్ అనాథాశ్రమంలో 40మంది అనాథ విద్యార్థులకు ఆదివారం సుమారు రూ.30 వేల విలువగల దుస్తులను పంపిణీ చేశారు. విద్యా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బిల్ల మహేందర్, సలహాదారు గురిజాల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ అనాథ పిల్లలకు చేయూతనివ్వడం అభినందనీయమని ప్రశంసించారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు ఒద్దిరాజు చంద్రప్రకాశ్, ప్రముఖ ఆర్థోఫెడిక్ సర్జన్ డాక్టర్ వంశీకృష్ణ, న్యూరోసర్జన్ డాక్టర్ రాజేశ్వరి, నర్సింగరావు, ఫౌండేషన్ బాధ్యులు కృష్ణ, ఉదయశ్రీ, ప్రభాకర్, గజ్జల స్వరూపరాణి, పల్లె రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హజ్ యాత్రికులకు సన్మానం

ఖిలా వరంగల్: వరంగల్ శంభునిపేటకు చెందిన ఎంఏకే తన్వీర్ ఆధ్వర్యంలో ముస్లింలు హజ్‌యాత్రకు బయలుదేరారు. ఈమేరకు హజ్‌యాత్రకు తరలివెళ్తున్న ఎంఏకే తన్వీర్, ముజాహిద్ తహశీర్‌తో పాటు తదితరులను ఆదివారం సన్మానించారు. కార్యక్రమంలో షఫియొద్దీన్, మీర్జా నసీరొద్దీన్ బేగ్, ఎండి.నూరొద్దీన్, ఎండి.గౌస్, ఖద్రు జామా, ఎండి.హఫీజ్, ఆరీపొద్దీన్, ఎండి.ముఖీద్, ఎండి.ఫహీమ్, సయ్యద్ సాబీర్, ఎండి.రబ్బాని, ఎండి.హసన్, ఎండి.మున్నా, ఎండి.అఖీల్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు చీరల పంపిణీ



హన్మకొండ చౌరస్తా: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని కరుణామయ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అనాథ వృద్ధులకు చీరలు, చొక్కాలను ఆదివారం పంపిణీ చేశారు. హనుమకొండలోని ములుగు క్రాస్ రోడ్డు, ప్రసూతి ఆస్పత్రి, బస్టాండ్, పెట్రోల్‌పంపు, అదాలత్, కాజీపేట ప్రాంతాల్లో రోడ్లపై నివసిస్తున్న అభాగ్యులకు సంస్థ అధ్యక్షుడు బొచ్చు నరేష్ దుస్తులు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ బాధ్యుడు బైరపాక రమేష్ ఉన్నారు.

అంబేడ్కర్ పాటల సీడీ ఆవిష్కరణ

హన్మకొండ: హనుమకొండకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు డాక్టర్ బొల్లికొండ వీరేందర్ సారథ్యంలో రూపొందించిన అంబేడ్కర్ పాటల సీడీని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవిష్కరించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆదివారం జరిగిన కార్యక్రమంలో పాటల సీడీని ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాగర్ కర్నూల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్, చెన్నూర్ మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్, గువ్వల బాలరాజు, జీవన్ రెడ్డి, స్టేట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్లు డాక్టర్ వాసుదేవ రెడ్డి, డాక్టర్ దూదిమెట్ల బాలరాజు, డాక్టర్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.